# న్యాయానికి విలువ

ఎక్కదల్చుకున్న బస్సు వెళ్లిపోయిందప్పుడే! అదే ఆఖరిబస్సు. వెళ్ళదల్చుకున్న స్థలానికి వెళ్లడ మెలా?...

అంతా అంధకారం; అయోమయం! అవసరానికి బస్సు లేదు. వెళ్ళకపోతే గత్యంతరం లేదు. వేలమీద వ్యాపారం!

ఆలస్యం అమృతం విషం! శుభస్య శీఘ్రం!

గమ్యం చేరడ మెలా? —దగ్గరా దాపూ కాదు. పదిమైళ్ళదూరం. ప్రమాదకరమయిన దారి, దిక్కూ మొక్కూ లేని ప్రయాణం!

ఒంటరిగాడు. తోడెవరూ లేరు. అసలే పిరికిగుండె!—

డబ్బుకోసం, దాని సంరక్షణార్థం బ్రతికే జీవి.

ప్రయాణం మానేసే? పదివేలు నష్టం ఎలాగయినా వెళ్లాలి. సైకిలుమీదయితేనో?...

అమ్మబాబోయ్! పదిహేనువేల రూపాయలతో, ఒంటరిగా......ఆ దిక్కుమాలిన దారిలో ప్రయాణం, బుద్ధిఉన్న పని కాదని ఎవరనగలరు?...అయినా పిరికిగుండె, ఆగిపోవచ్చు...

జట్కాలో అయితేనో...?...ఒకమనిషికి ఇంకోమనిషి సాయం! — అదే ఓ ధైర్యం!

...ఆ రాత్రివేళ అంతదూరం కట్టేవాడెవడు?—అయినా అడిగిచూశాడు.

డబ్బుకక్కుర్తి లేనివాళ్లు, సుఖంమీద ఆశగలవాళ్లు, సోమరిపోతులు, ఆ రాత్రివేళ కదలమన్నారు.

కానీ...

వాడున్నాడు చూసేరూ? తిరగలి గంట్లలా ముఖంనిండా స్ఫోటకంమచ్చలూ వాడూను......కపాలబరువును మోయలేక మోస్తున్న బండికి, చావలేక బ్రతుకుతున్న గుఱ్ఱాన్నికటి. బేరంలేని ఆరోజున, అదే మంచి బేరమనే ఆశతో, "పదిరూపాయలిస్తారా?" అని పీక్కుపోయిన కళ్లను చిట్లించి అడిగేడు అసహ్యంగా.

"పీడాకళ మండిపోను! అదనుచూసి అడిగేడు!" అని స్వగతంలో అనుకొని "సగమిస్తా. కదలతావా?" అని అడిగేడు.

"మైలుకు రూపాయి మామూలేగా. అంతకంటె ఎక్కువేమీ లేదు ఎక్క"మన్నాడు జట్కావాడు.

ఆఖరికలా అయితేనేం, ఏడుస్తూ ఏడు రూపాయలివ్వడానికి ఒప్పుకొని ఎక్కేడు జట్కా.

* * *

కొసుగానీ వీడు ...... ఈ స్ఫోటకంమచ్చలవాడు ఎలాంటివాడో ఏమిటో?

వాడికళ్ళు దొంగకళ్ళు, కొంపతీసి వీడికి పోయేకాలపు బుద్ధి ఏమయినా పుట్టదుకదా? మధ్యదారిలో బండీ ఆపి ...... అమ్మబాబోయ్!- ఇంకేమయినా ఉందా? ఒకటా రెండా? పదిహేనువేల రూపాయలు!

జట్కావాళ్లను నమ్మకూడదు. సాధారణంగా వీళ్ళు—త్రాగుబోతులు, దొంగలు, ముష్కరులు, దయాదాక్షిణ్యాలు లేనివాళ్లు ఎంతకయినా తెగించగలరు.

కొల్లలుగా అనుమానాలు, దొంతర్లుగా ఒకదాని వెనుకొకటి, మెలికేసుకొని పెన

## ఆకుండి
## నారాయణమూర్తి

వేసుకొని పేనుకు పోతున్నాయి!

బరువుగా, భారంగా నడకలాంటి పరుగు పరుగెడుతున్నాది గుఱ్ఱం. దారి కిరుప్రక్కలా దెయ్యాలలాంటి చెట్లు, చెట్లపై గుడ్లగూబల పరిహాసం! అన్నీ అపశకునాలే! అంతా అశుభం!

—సరి అయిన సమయానికి జ్ఞాపకొచ్చేడతను. అతనంటే ఎవరో కాదు అతనే భగవంతుడు! "వాడొట్టి లంచగొండి. లంచానికొకపడి రక్షిస్తూ ఉంటాడు!" ఇది అతని నమ్మకం.

"సురక్షితంగా గమ్యానికి చేరిస్తే, ముడుపు చెల్లించుకుంటా"నని ఆశ పెట్టేడు.

భక్తుల్ని పరీక్షించడం భగవంతుని
లీలల్లో ఒకటి!

కారు మేఘాలు క్రమ్ముకున్నాయి. కుంభ
వృష్టి కురిసేలాగుంది.

ఉరుములతో మెరుపులతో
ఉల్లములో గాలివాన!

........................

ఆ అర్ధరాత్రి అంధకారంలో గమ్యం చేరకముందే ఆగిపోయింది బండి. ఆ చక్రం మళీ తిరగలేక విరిగి పోయింది.

ముందున్న జట్కావాలా అదృష్టవంతుడు; తప్పించుకున్నాడు ప్రమాదంలోంచి. కానీ మధ్యస్థంగా పదిలంగా మూటపట్టుకొని కూర్చున్న ఆ ఆసామీకి తల బొప్పి కట్టింది. పటుతప్పి మూటతుళ్ళి ప్రక్కనున్న గోతిలోని నీళ్ళలో పడిపోయింది. దెబ్బమాట దేముడెరుగు. "డబ్బుమూట ఏమయిం"దని గావుకేక పెట్టేడు.

...గోతిలోని నీళ్ళలో నానుతున్న పెన్నిధిని పైకితీసి, "అయితే ఇది డబ్బున్నమూట!" ఆశ్చర్యంతో అన్నాడు జట్కావాలా.

వాడి చేతులో ఉన్న తన ప్రాణాలను చూసి తడబడుతూ వణికిపోతూ "పుణ్యాత్ముడవునువ్వు. ఏదీ ఏదీ నా మూట నాకిచ్చేయ్" అన్నాడు ఒళ్లుదులుపుకొని లేచి.

"బరువుగా ఉన్నాదిది. బాబూ, ఏం తున్నాదిందులో?" అని అడిగేడు వాడు.

"ఏంటయితే నేం లే? అది నీకనవసరం. నా మూట నాకిచ్చేయ్."

"అర్ధరాత్రి ఎవరూ లేరు. ఏఁవిటీ దబాయింపు? ఇది వాడంటే కాదనే గుండె ధైర్యం తనకుందా?

అమ్మ బాబోయ్! కుళ్ళువెధవ - దొంగవెధవ- కాజెయ్యాలని చూస్తున్నాడు." ఏం చెయ్యాలో తెలియలేదు. అగమ్యం, అంధకారం. అనుమానపు గుండె చురుకుగా పని చేస్తున్నాది.

ప్రక్కజేబులో తాళాలు తీసున్న చిన్న చాకును ఎందుకయినా మంచిదని పైకి తీశాడు రహస్యంగా. అదంతా చాకు ధైర్యం.

"బాబూ, భయపడకు! కిరాయికొక మరో పదిరూపాయలు నాకిస్తే బండీ బాగు


అధైర్యపడవద్దు

శాస్త్రీయమైన, నిజమైన SEX— ADVICE పొందవచ్చును. మీకు ఉండుకొన్న లక్షణములు వ్రాయుచూ, యింకా వివరాలకు కవరు పంపేది.

డాక్టర్ రత్నంసన్స్, (Estd 1904) మలక్‌పేట బిల్డింగ్స్, ఆజంపూరామార్కెట్ వద్ద, హైదరాబాద్ -2.(దక్కన్) P. A.

# న్యాయానికి విలువ

చేయించుకుంటాను. మీ మేలు మరచిపోను. దౌర్జన్యంగా ధన మార్జించడం నాకు చేత కాదు," అన్నాడు జట్కావాలా,

"అలాగే అలాగే. ముందా మాటేటు లే!" అన్నాడు.

తన ప్రాణప్రదమైన ఆమాట నందుకొని, "ఇప్పుడెలా వెళ్లడం?" అంటూండగానే జోరున వర్షం వచ్చేసింది.

విరిగిన ఆ జట్కాగూడులో, ఒకరిప్రక్కొకరు కాళ్లు ముడుచుకొని చలికి వణికిపోతూ కూర్చున్నారు.

ఆ కంపుమనిషి ప్రక్కని కూర్చోడం, తనకు నామర్దా. కాని ఏం చెయ్యడం? అంతా కర్మ!

తనమాట తన కిచ్చినందుకా వెధవకి పది రూపాయలు కావాలిట! వీడు పడ్డ పాటే ముందిగనక?

తిరిగి తన చేతిలో పడింది తనమాట! చేతిలో దాకుంది. అవసరమయితే ఒక మనిషిని దానితో చంపడం కష్టంకాదు.

వెధవజట్కా వీడూను. ఒక్క చిక్కిన గుర్రాన్ని, శిథిలావస్థలోనున్న బండికి కట్టి, ఎక్కా మొక్కా లేని స్థలంలో వదిలీసేడు. అవతల తనపని పాడయింది. బోలెడు నష్టం. వీడు చేసిన ఇంత మహాఉపకారానికీ అదనంగా పదిరూపాయ లెందుకివ్వాలి?

ప్రక్కనే ముడుకుపాట్లు పడుతున్న వాడి డొక్కలో, ఒక్కపోటు పొడుస్తే పీడవిరగడవుతుంది. కాని హత్యానేరం తన మీద పడితే? ఆత్మసంరక్షణార్థం అటువంటిపని.. దానికేం? కాని ఆ శేషరాత్రి...ఒంటరిగా ఓ శవం ప్రక్క ఎలాగుండడం?...

...అందుకే వాడు కోరినడబ్బు "ఇస్తా, ఇస్తా" అంటూనే తెల్లారేవరకూ గడిపేయాలి. తెల్లారేక మనుష్యసంచారం ఆరంభమయేక ఇక అప్పుడు చూపిస్తాడు తన తడాఖా! అదే మంచి ఆలోచన.

* * *

ఆలంతదూరంలో మనుష్యుల గుసగుసలు వినిపించేయి. జట్కావాలా వీపుమీద గోకేడు. "ఎవరో మనుష్యు లొస్తున్నారు. వర్షం తగ్గింది. వాళ్లతో నడిచిపోదామా?" అన్నాడు.

ఆత్రుతతో ఒక్కగంతువేసి ఆ ఆసామిని ఒక్క త్రోపుత్రోసి అదృశ్యమయేడు జట్కావాలా.

వాడెందుకలా పారిపోయాడో అర్థంకాక గాభరాపడ్డాడతను.

మరుక్షణంలోనే జట్కాను చుట్టుముట్టేరు భూతాలలాంటి మనుష్యులు.

గజగజ లాడిపోయేడు.

నలుగురు కింకరులు రెండుచేతులూ పట్టుకొని బయటకు బురదలోకి ఆ బరువయిన దేహాన్ని లాగీసేరు.

ఒకడు టార్చిలైటు అతని ముఖంమీదికేసి —"నోరెత్తితే మాట దక్క" దని కత్తిని చూపించేడు, మరొకడు జేబులుతడిమేడు. పర్సుని హస్తగతం చేసుకొని వికారంగా నవ్వేడు. మరొకడు జట్కాలో కెళ్లి చూసేడు. పని అయిపోయిన మరుక్షణంలో అదృశ్యమయిపోయేరు వాళ్ళు.

పోతేపోయింది వెధవడబ్బు; ప్రాణాలతో వదిలిపెట్టేరు వాళ్లు...అంతే చాలని సంతోషించేడతను. బ్రతికుంటే అంతేచాలు; అదే పది వేలనుకున్నాడతను.

ప్రాణాలకు ముప్పురాదనే ధైర్యం ఉన్నంతకాలం, ధనంపోతే ప్రాణంపోయినట్లు బాధపడతారీ మనుష్యులు. ప్రాణాలకు ముప్పొచ్చిన సమయంలో ఆ ధనం పోయినా "ప్రాణాలు దక్కాయి. అంతే చా"లనే సంతృప్తిపడతారీ మనుష్యులు.

ఆ రకమయిన సంతృప్తే పడ్డాడతను.

ఒళ్ళు దులుపుకొని లేచాడు...

.............

ఇంతకీ ఈ జట్కావాలా ఏడీ?

పిరికివెధవ!—జెల్ల కొడితే దమ్మిడీ లేదు. వీడికెందుకో ఇంత భయం? ఆ గాభరాలో ప్రక్కనున్న తనవంటి పెద్దమనిషిని ఒక్క త్రోపుత్రోసి మరీ పారిపోయేడు. ఒట్టి పిరికి వెధవ!

—ఇంతకీ వీడో శనిగాడు. ఈ వెధవ జట్కా కట్టకపోయినా బాగుండిపోయేది. అయినా రాత్రి వేళ అంతడబ్బుతో ఈ దరిద్రగొట్టు జట్కాలో, ఈ దిక్కుమాలిన దారిలో ప్రయాణం చెయ్యడం తనదే తప్పనుకున్నాడు.

వర్షం వెలిసింది. వేగుచుక్క అగుపించింది. ఒక్క గెంతు వేసి సకిలించింది గుర్రం.

మళ్ళీ ఏదో అలికిడి. అడుగుల చప్పుడు. మనిషే?

అసలే చలి. ఆ చలికితోడు భయం... 'ఇంకా ఏముందని? అంతా అయిపోయింది! ...దొంగవెధవ మోసపోయి పోతాడు!'

కానివాడు...

అంటే ఆ వచ్చిన జట్కావాలా!

వాడిని చూడగానే ప్రారంభించేడు తిట్టడం. "శనిగాడివి. దరిద్రగొట్టు వెధవ్వి!- నీ జట్కా నువ్వూ నా సర్వస్వం హరించిపోవడానికి కారకులు. కొన్ని వేలు విలువ చేసే నా ప్రాణంకంటే, దమ్మిడీ విలువ చెయ్యని నీ ప్రాణం గొప్పదా ఏమిటి? ఓ పిరికిపందా!... ప్రమాదంలో ఉన్న నన్ను ఒంటరిగా విడిచిపెట్టి, ప్రాణాలమీద తీపితో ఎక్కడికోయ్ పారిపోయావ్?"

వాడు రోషంతో గుడ్లెర్రజేసి..."నా ప్రాణంకోసం కాదు పారిపోడం! రానున్న అపాయాన్ని అనుభవంవల్ల గుర్తించి, ఈ మాటేపోతే మీ ప్రాణం పోతుందని, మాట పట్టుకొని హడావిడిగా ఉడాయించేను! తెలిసిందా ఇప్పుడైనా? ఇదుగో మీ ప్రాణం!" అంటూ అతనిముఖంమీదికి గిరవాటేశాడా మాటని.

అంతులేని ఆశ్చర్యంతో, అవధులు దాటిన ఆనందంతో, మాటనందుకొని కళ్లకద్దుకొని..."అయితే పర్సులోని ఇరువది రూపాయల్ని మాత్రం దొంగవెధవలు కాజేసేరన్న మాట! హే భగవాన్!...ఇదంతా నీ కృప! నీకు ముడుపు చెల్లిస్తాను." అన్నాడు.

"బాబూ నా కోర్కె చెల్లించండి. బండీ బాగుచేయించుకుంటాను." అన్నాడు జట్కావాలా.

"బోలెడు నష్టమొచ్చిందని నేనేడుస్తూ ఉంటే మధ్య నీగొడవేమిటోయ్? అలాగే చూద్దాంలే!...తెల్లారనీ!" అన్నాడు ఎలాగయితేనేం తెగించి.

